నీ వాక్యము నన్ను బ్రతికించియున్నది. కీర్తనలు 119:50
నీ వాక్యములు వెల్లడిఅగుట తోడనే వెలుగు కలుగును. కీర్తనలు 119:130
వాక్యపు వెలుగు

## ప్రయోజనకరము కాని భయము (Waste Fear)

**దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక !**

ప్రియ సహోదరి , సహోదరుడా నీవు దేవునికి భయపడుచున్నావా ? లేదా భయపడినట్టు నటిస్తున్నావా ?

దేవుని యెడల భయము కలిగి వుంటే ఏమి ప్రయోజనమో లేఖనాలలో గమనిద్దాం !

కీర్తనల గ్రంథము : 34:9 - యెహోవా భక్తులారా, ఆయనయందు భయభక్తులు ఉంచుడి. ఆయనయందు భయభక్తులు ఉంచువానికి ఏమియు కొదువలేదు. **దేవునికి భయపడు వారికి ఏమియు కొదువ ఉండదు** అని వాక్యము చెప్తుంది .

కాని !

కొందరికి దేవుని యెడల కలిగిన భయము ప్రయోజనకరముకానిదిగా మిగిలిపోయింది . వారు ఎవరో ఇప్పుడు చూద్దాం

1. తలాంతును కట్టి ఉంచిన భయము :

Luke(లూకా సువార్త) 19:21 - నీవు పెట్టనిదానిని ఎత్తికొనువాడవును, విత్తనిదానిని కోయువాడవునైన కఠినుడవు గనుక, **నీకు భయపడి దీనిని రుమాలున కట్టి ఉంచితినని చెప్పెను.**

ఈ రోజుల్లో చాల మంది దేవుడు ఇచ్చిన తలాంతులను కట్టి ఉంచుతున్నారు . అనేక మందికి ప్రయోజనకరంగా వుండడం కోసం దేవుడు మనకు తలాంతులు ఇస్తే వాటిని సరిగా వాడక పోవడం వలన తలాంతులను నిష్ప్రయోజనం చేసుకుంటున్నాము .

2. దయ్యముల భయము :

James(యాకోబు) 2:19 - దేవుడొక్కడే అని నీవు నమ్ముచున్నావు. ఆలాగునమ్ముట మంచిదే; **దయ్యములును నమ్మి వణకుచున్నవి.**

దయ్యములు దేవుని చూచి నమ్మి వణుకుచున్నవి కాని ప్రయోజనమేమి! అవి చివరకు నరకమునకు పోవలసినదే కదా . **వారు భూమిమీద సజీవులుగా వున్న కాలములో దేవునికి నిజమైన భయం కలిగి ఉంటే వారు దయ్యములు కాక పోవుదురు .**




### 3. తిరస్కారముతో కూడిన భయము:

Jonah(యోనా) 1:9 - అతడు వారితో ఇట్లనెను నేను హెబ్రీయుడను; సముద్రమునకును భూమికిని సృష్టికర్తయై ఆకాశమందుండు **దేవుడైయున్న యెహోవాయందు నేను భయభక్తులుగల వాడనైయున్నాను.**




యోనా లాంటి వారు అనేక మంది మనలో వున్నారు .దేవుడు ఒకటి చెప్తే మనం ఒకటి చేస్తాం . పైగా ఏదైనా జరగరానిది జరిగితే తిరిగి దేవుని నిందిస్తాము .

### 4. అపవిత్రతో కూడిన భయము:

2 Kings(రెండవ రాజులు) 17:41 - **ఆ ప్రజలు ఆలాగున యెహోవాయందు భయభక్తులు గలవారైనను తాము పెట్టుకొనిన విగ్రహములను పూజించుచు వచ్చిరి.** మరియు తమ పితరులు చేసినట్లు వారి యింటివారును వారి సంతతివారును నేటివరకు చేయుచున్నారు.



చాలా మంది పైకి యేసుక్రీస్తు ని నమ్మిన వారిగా కనపడుతూ ,భయపడుతున్నట్టు కనబడుతూ............. దేవునికి హేయమైన క్రియలు చేస్తున్నారు . (ఉదా : బొట్టు పెట్టుకోవడం , వ్యభిచారము .............)

ప్రకటన గ్రంథము 3:15,16- నీ క్రియలను నేనెరుగుదును, నీవు చల్లగానైనను వెచ్చగానైనను లేవు; నీవు చల్లగానైనను వెచ్చగానైనను ఉండిన మేలు.

**నీవు వెచ్చగానైనను చల్లగానైనను ఉండక, నులివెచ్చనగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోటనుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను.**

ప్రయోజనకరముగా

నీ
భయము
నీకు

వున్నదా? లేదా?